
సాక్షి
గుంటూరు
సోమవారం । 20 । మార్చి । 2023



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద ఆదివారం 716 క్యూసెక్కులు విడుదల చేశారు. కాలువలకు 793 క్యూసెక్కులు వదిలారు.



నిత్యాన్నదానానికి విరాళాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి ఆదివారం పలువురు భక్తులు విరాళాలను అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు.

కోవిడ్ జీరో



గుంటూరుమెడికల్: జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఒక్క కరోనా పాజిటివ్ కేసు కూడా నమోదు కాలేదు. జిల్లాలో కరోనా మరణాలు ఎక్కడా సంభవించలేదు.

న్యూస్‌రీల్

అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



పంచాంగాలను ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి, ధర్మకర్తల మండలి చైర్మన్

చందోలు(పిట్టలవానిపాలెం): మండలంలోని చందోలులో వేంచేసి ఉన్న బగళాముఖి బండ్లమ్మ అమ్మవారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వెంకటరమణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ డాక్టర్ వై.లక్ష్మణమూర్తి, హైకోర్టు ఆఫీసర్ డీవీ నాగేశ్వరరావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి డి.శ్రీదేవిలు దర్శించుకున్నారు. గుంటూరు హరి ఎంటర్‌ప్రైజెస్ వారు అమ్మవారి ఆలయానికి సమర్పించిన శోభకృత్ నామ ఉగాది పంచాంగాలను బోర్డు చైర్మన్ మోదుగుల ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు.

అమరేశ్వరుని దర్శించుకున్న మంత్రి ఉషాశ్రీచరణ్



మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు ఆశీర్వచనం అందజేస్తున్న అర్చకులు

అమరావతి: ప్రసిద్ధ శైవపుణ్యక్షేత్రం అమరావతిలో వేంచేసియున్న బాలచాముండికా సమేత అమరేశ్వర స్వామివారిని రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆదివారం దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు స్వాగతం పలికారు. అమరేశ్వర స్వామివారికి అభిషేకాలు, బాలచాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక కుంకుమపూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు స్వామివారి శేషవస్త్రాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట వైఎస్సార్ సీపీ సచివాలయాల మండల కన్వీనర్ బి.హనుమంతరావు, తదితరులు ఉన్నారు.

'పది' పరీక్షలకు పరిశీలకుల నియామకం

గుంటూరు ఎడ్యుకేషన్: ఏప్రిల్ 3వ తేదీ నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ప్రభుత్వం జిల్లాస్థాయిలో పరిశీలకులను నియమించింది. గుంటూరు, బాపట్ల జిల్లాలకు ఆర్ఎంఎస్ఏ డైరెక్టర్ పి.పార్వతి, పల్నాడు జిల్లాకు పాఠశాల విద్య ఆర్జేడీ వీఎస్ సుబ్బారావును పరిశీలకులుగా నియమించింది. ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుని, పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడటంలో పరిశీలకులు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంది.

దుర్గమ్మ సన్నిధిలో సూర్యోపాసన సేవ



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): లోక సంరక్షణార్థం, సర్వ మానవాళికి సంపూర్ణ ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ ఆదివారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో సూర్యోపాసన సేవ జరిగింది. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని రాజగోపురం ఎదుట కళావేదికపై ఆలయ అర్చకులు సూర్యభగవానుడి చిత్రపటానికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తజనులందరికీ పరిపూర్ణమైన ఆరోగ్యం సిద్ధించాలని కాంక్షిస్తూ సేవ నిర్వహించామని ఆలయ అర్చకులు పేర్కొన్నారు. సేవలో పలువురు భక్తులు, ఉభయదాతలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆర్జిత సేవలో పాల్గొన్న ఉభయదాతలకు ప్రత్యేక క్యూలైన్ మార్గం ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతించారు.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం ఆదివారం 535.20 అడుగుల వద్ద ఉంది. ఇది 178.4758 టీఎంసీలకు సమానంగా ఉంది. సాగర్ జలాశయం నుంచి కుడికాలువకి 9,387, ఎడమ కాలువకు 3,259, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 7,900, ఎస్ఎల్‌బీసీకి 2,000, వరద కాలువకి 320 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 22,866 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి వచ్చే నీటి చేరిక పూర్తిగా నిలిచిపోయింది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 814.00 అడుగుల వద్ద ఉంది. ఇది 36.7130 టీఎంసీలకు సమానం.

అద్వితీయం.. ఆధునికం

నాడు-నేడు రెండోదశ పనులు వేగవంతం

- గుంటూరు జిల్లాలో 419 పాఠశాలలకు రూ.11.98 కోట్లు విడుదల
- వచ్చే విద్యాసంవత్సరానికి సిద్ధం చేసే లక్ష్యంతో పనుల్లో పురోగతి
- అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు పాఠశాలలకు చేరుతున్న నూతన ఫర్నిచర్
- పూర్తి నాణ్యతా ప్రమాణాలతో జరుగుతున్న ఆధునికీకరణ పనులు
- రెండో దశలో రూ.163 కోట్ల అంచనాల్లో ఇప్పటివరకు రూ.43.43 కోట్లు విడుదల

విద్యార్థుల ఉన్నత భవిష్యత్తే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలతో పాఠశాలలను శరవేగంగా అభివృద్ధి చేస్తోంది. కార్పొరేట్ స్కూళ్లకు ఏమాత్రం తీసిపోని విధంగా మౌలిక సౌకర్యాలపై దృష్టి పెట్టింది. ఇప్పటికే నాడు-నేడు మొదటి దశ పనులు దిగ్విజయంగా పూర్తవగా, రెండో దశలో మిగిలిన నిర్మాణాలు, ఆధునికీకరణ పనులను వేగవంతంగా పూర్తిచేస్తోంది. దీంతో ప్రభుత్వ బడులు వచ్చే విద్యాసంవత్సరం నాటికి కొత్తరూపు సంతరించుకుని, విద్యార్థులకు ఆహ్వానం పలకనున్నాయి.



గుంటూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు

గుంటూరు ఎడ్యుకేషన్: మన బడి నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలను మార్చివేస్తూ ప్రారంభించిన విద్యాయజ్ఞాన్ని ప్రభుత్వం నిరంతరాయంగా కొనసాగిస్తోంది. నాడు-నేడు మొదటి దశలో ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 1,149 పాఠశాలలకు మహర్దశ కల్పించిన ప్రభుత్వం రెండో విడతలో మిగిలిన పాఠశాలలన్నింటినీ ఆధునికీకరణ బాట పట్టించేందుకు వేసిన ప్రణాళికలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. జిల్లాల విభజన అనంతరం ఒక్క గుంటూరు జిల్లాలోనే నాడు-నేడు రెండో విడతలో 563 పాఠశాలలను ఎంపిక చేసిన ప్రభుత్వం రూ.200 కోట్లతో ఆధునికీకరణ పనులను చేపట్టింది. పాఠశాల భౌతిక స్వరూపాన్ని మార్చి వేయడంతో పాటు విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులతో కూడిన 10 కాంపొనెంట్స్ వారీగా ఆధునికీకరణ పనులు పురోగతిలో ఉన్నాయి. విద్యార్థుల సంఖ్యకు అవసరమైన విధంగా అదనపు తరగతి గదులను సైతం నిర్మిస్తున్నారు. రెండో విడతలో వేగంగా పనులు జరుగుతున్న 419 పాఠశాలలకు తాజాగా ప్రభుత్వం రూ.11.98 కోట్లు విడుదల చేసింది. సంబంధిత పాఠశాలల ఆధునికీకరణకు అనుమతులు మంజూరు చేసిన రూ.163.85 కోట్లలో ఇప్పటి వరకు రూ.43.43 కోట్లు విడుదల చేసింది. పాఠశాలల్లో జరుగుతున్న పనుల పురోగతికి అనుగుణంగా నిధులు మంజూరు చేస్తున్న ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలలు పునఃప్రారంభానికి ముందుగానే పనులన్నింటినీ పూర్తి చేసేవిధంగా విద్యాశాఖాధికారులకు లక్ష్యాన్ని విధించింది.

పాఠశాలలకు నూతన ఫర్నిచర్ రాక..

నాడు-నేడు రెండో విడతలో ఎంపికైన పాఠశాలలకు కొత్తగా కొనుగోలు చేసిన ఫర్నిచర్‌ను ప్రభుత్వం నేరుగా ఆయా పాఠశాలలకు పంపుతోంది. జిల్లాలోని వివిధ మండలాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు డ్యుయల్ డెస్కులు, ఉపాధ్యాయులు కూర్చునేందుకు అవసరమైన కుర్చీలు లారీల ద్వారా నేరుగా పాఠశాలలకు పంపుతున్నారు. కొత్త ఫర్నిచర్ రాకతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఎటువంటి మౌలిక వసతులు, ఫర్నిచర్‌ను చూడని పరిస్థితిల్లో ప్రస్తుతం రూ.లక్షల వ్యయంతో బ్రాండెడ్ ఫర్నిచర్‌ను పంపుతుండటంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నారు. శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి, ఆధునికీకరణ పనులతో ప్రభుత్వ బడులు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ముస్తాబవుతున్నాయి.

కొత్త ఫర్నిచర్ చూడటం ఇదే ప్రథమం..



మైనార్టీ విద్యార్థుల కోసం నడుస్తున్న మా పాఠశాలను నాడు-నేడు రెండో దశలో ఎంపిక చేశారు. పాఠశాల చరిత్రలో కొత్తగా ఫర్నిచర్ రావడం ఇదే మొదటిసారి. విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చునేందుకు వీలుగా 30 డ్యుయల్ డెస్కులను పంపించారు. ఇంత కాలం నేలపై కూర్చున్న విద్యార్థులు డ్యుయల్ డెస్కుల రాకతో ఎంతో సంతోషిస్తున్నారు.

– రాబియా బస్రీ, ఉపాధ్యాయురాలు, ప్రభుత్వ ఉర్దూ ప్రాథమిక పాఠశాల, చౌత్రా, గుంటూరు



గుంటూరు ప్రభుత్వ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో కొత్తగా వచ్చిన డ్యుయల్ డెస్కులపై కూర్చున్న విద్యార్థులు

రేపు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

నరసరావుపేట: పట్టణంలోని బరంపేటలో గల విద్యుత్ ఆఫీసు పక్కనే ఉన్న శ్రీరస్తు కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వై.ఏడుకొండలు ఆదివారం వెల్లడించారు. ఏపీసీపీడీసీఎల్ పరిధిలోని ఎన్టీఆర్, బాపట్ల, గుంటూరు, పల్నాడు, నరసరావుపేట, ప్రకాశం జిల్లాలలోని హెచ్‌టీ వినియోగదారుల విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ ఫోరంను నిర్వహిస్తున్నామన్నారు. సరఫరాలో ఎటువంటి సమస్య ఉన్నా రాతపూర్వకంగా సర్వీసు కనెక్షన్ నెంబరు, పూర్తి అడ్రస్సు, సెల్ నంబరుతో పోస్టు ద్వారా లేదా వ్యక్తిగతంగా హాజరై తెలియజేయాలన్నారు. ఫిర్యాదుల కోసం ఎటువంటి డబ్బులు, వకీలును పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. విద్యుత్ సరఫరాలో తరచుగా వచ్చే సమస్యలు, విద్యుత్ హెచ్చుతగ్గులు, మీటరు ఎక్కువగా తిరుగుట, ఆగిపోవుట, నూతన సర్వీసులు ఇచ్చేందుకు నిరాకరణ, జాప్యం, సరఫరాకు సంబంధించిన ఇతర సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు.

ఆరు రేవులకు బహిరంగ వేలం రేపు

గుంటూరుఎడ్యుకేషన్: జెడ్పీ ఆధీనంలోని కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో ఆరు రేవులకు ఈనెల 21న ఉదయం 10.30 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు జెడ్పీ సీఈఓ జె.మోహన్‌రావు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కృష్ణానదిలో పడవలు, బల్లకట్టు నడుపుకొనేందుకు సుంకం వసూలు చేసుకునే నిమిత్తం 2023-24 సంవత్సరానికిగాను ఈనెల 9వ తేదీన 12 రేవులకు నిర్వహించిన బహిరంగ వేలంలో ఆరు రేవులకు సంబంధించి వేలం పూర్తయిందని తెలిపారు. అచ్చంపేట మండలంలోని మాదిపాడు, పుట్లగూడెం, మాచవరం, గోవిందాపురంలలో బల్లకట్టు, కొల్లిపర మండలంలోని వల్లభాపురం, మున్నంగిలో పడవలు తిప్పుకొనేందుకు తిరిగి మంగళవారం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

పన్ను బకాయిలపై ప్రత్యేక దృష్టి

- జిల్లా వ్యాప్తంగా 7760 వాహనాల గుర్తింపు.. రూ.185.74 కోట్ల బకాయిలు
- ఐదు త్రైమాసికాలు చెల్లించని వాహనాలపై ప్రత్యేక దృష్టి
- ఇప్పటికే నోటీసులు జారీ చేసిన రవాణా శాఖ
- తనిఖీలు మరింత ముమ్మరం చేస్తున్న ప్రత్యేక బృందాలు



తనిఖీలు నిర్వహిస్తున్న రవాణాశాఖ అధికారులు (ఫైల్)

పట్నంబజారు: జిల్లాలో పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలపై రవాణశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ప్రత్యేక బృందాలతో పేరుకుపోతున్న పన్నులు వసూలు చేసేందుకు విస్తృత తనిఖీలు నిర్వహించటంతో పాటు, వాహనాలకు జరిమానాలు విధిస్తున్నారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో స్పీడ్ మరింత పెంచారు.

మొత్తం 1,01,950 ట్రాన్స్‌పోర్టు వాహనాలు

జిల్లాలో మొత్తం 1,01,950 ట్రాన్స్‌పోర్టు వాహనాలు ఉన్నాయి. వాటిలో 24,936 లారీలు, 1389 మ్యాక్సీ క్యాబ్‌లు, 6121 మోటార్ క్యాబ్‌లు, 16,179 ట్రాక్టర్లు, 28,390 ఆటోలు, 839 అంబులెన్స్‌లు, 2897 స్కూల్ బస్సుల తో పాటు ఇతరత్రా వాహనాలు కలుపుకొని మొత్తం లక్షకుపైగా ఉన్నాయి. ఈ క్రమంలో కాంట్రాక్ట్ వాహనాలు ప్రతి మూడు నెలలకు ఒకసారి త్రైమాసిక పన్ను చెల్లించాల్సి ఉంటుంది. దానిలో భాగంగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ 341.19కోట్లు రవాణాశాఖకు లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు రూ 220.41 కోట్లు వసూలయింది. త్రైమాసిక పన్నులకు సంబంధించి రూ 93.13 కోట్లు, లైఫ్ ట్యాక్స్ రూ.203.14 కోట్లు, ఫీజులు, లైసెన్స్‌లకు సంబంధించి రూ 27.67 కోట్లు, కేసుల నమోదులో రూ.9.12 కోట్లు వచ్చినట్లు అధికారుల గణంకాలు చెబుతున్నాయి. పన్నుల వసూళ్లలో 64.60శాతంతో జిల్లా రాష్ట్రంలో ఎనిమిదో స్థానంలో ఉండగా, కేసుల నమోదులో 133.78శాతంతో రెండో స్థానంలో నిలిచింది.


పన్నులు చెల్లించని వాహనాలు 7760..

జిల్లాలో పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న 7760 వాహనాలను అధికారులు గుర్తించారు. వాటికి సంబంధించి రూ.185.74 కోట్లు బకాయిలు వసూలు చేయాల్సి ఉంది. త్రైమాసికం ముగియక ముందే రానున్న నెలకు సంబంధించి సైతం ముందస్తుగా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఏడాది జనవరిలో చెల్లించాల్సిన వాహనాలు 559, రెండు త్రైమాసికాలు దాటినవి 33, మూడు త్రైమాసిక పన్నులు కట్టాల్సినవి 271, ఏడాదిపైగా కట్టనవి 393, ఐదు త్రైమాసికాలు దాటినా.. పన్నులు చెల్లించని వాహనాలు 5978 కలిసి మొత్తం 7760 వాహనాలు ఉన్నట్లు గుర్తించారు.

స్వయంగా చెల్లిస్తే 50శాతంతో సరి..

త్రైమాసిక పన్నులకు సంబంధించి చెల్లించాల్సిన వారు స్వయంగా చెల్లిస్తే పన్నుతో పాటు 50శాతం జరిమానాతో సరిపోతుంది. అధికారుల తనిఖీల్లో పట్టుబడితే మాత్రం పన్నుతో పాటు 200శాతం అధికంగా జరిమానా విధించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పన్నులు చెల్లించాల్సిన 7760 వాహన యజమానులకు నోటీసులు జారీ చేసిన అధికారులు, పన్నులు వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రత్యేకంగా కొంత మందిని ఏర్పాటు చేసి ఫోన్‌ల ద్వారా పన్నులు కట్టాలని సూచిస్తున్నారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు (ఎంవీఐ)లు 8 మంది జిల్లాకు ఉన్న నేపథ్యంలో కేసుల వారీగా డివిజన్ పరంగా కేటాయించటంతో, నిత్యం ఆ పన్నుల వసూళ్లపై పర్యవేక్షణ చేయాలని డీటీసీ షేక్ కరీం ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకంగా ఆరు బృందాలను రంగంలోకి దించి పన్నుల వసూళ్లను వేగవంతం చేస్తున్నారు.

స్వయంగా చెల్లిస్తే జరిమానా తగ్గింపు



పన్నులు చెల్లించాల్సిన వాహన యజమానులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశాం. స్వయంగా పన్నులు చెల్లిస్తే కేవలం 50శాతం జరిమానాతో సరిపోతుంది. తనిఖీల్లో పట్టుబడితే మాత్రం చట్టప్రకారం 200శాతం జరిమానా విధించి తీరుతాం. ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించి తీరాల్సిందే. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ వారి వాహనం ప్రకారం పన్నులు చెల్లించాలి. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా పన్నులు చెల్లించని వాహనాలను గుర్తించాం. తనిఖీలు మరింత ముమ్మరం చేస్తాం.

– షేక్ కరీం, డీటీసీ, గుంటూరు జిల్లా

సుబ్బారాయుడి హుండీ ఆదాయం రూ.8.41 లక్షలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కొత్తపేట ఇంద్రకీలాద్రిపై కొలువున్న సుబ్బారాయుడికి రూ.8.41 లక్షల ఆదాయం హుండీ కానుకల ద్వారా లభించింది. కొత్తపేటలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవస్థానంలో భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకల హుండీలను లెక్కించారు. ఏడాది తర్వాత కానుకలను లెక్కించగా రూ.8,41,303 ఆదాయం లభించింది. అలాగే 13 అమెరికన్ డాలర్లు లభించాయి. దేవదాయ ధర్మదాయ శాఖ పక్షాన బావాజీ మఠం కార్యనిర్వహణాధికారి ఎన్వీ సాంబశివరావు పర్యవేక్షించారు.

పేద విద్యార్థులకు జగనన్న దీవెన

- తల్లుల ఖాతాల్లో జగనన్న విద్యా దీవెన పథకం నిధులు
- జిల్లాలో 37,228 మంది విద్యార్థులకు రూ.32.08 కోట్లు విడుదల
- గుంటూరు నుంచి సీఎం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, జెడ్పీ చైర్‌పర్సన్



విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన చెక్కు అందజేస్తున్న కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా

గుంటూరు వెస్ట్: పేద విద్యార్థుల ఉన్నత చదువులకు, బంగారు భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన జగనన్న విద్యాదీవెన పథకం కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్టోబర్ – డిసెంబర్ 2022 త్రైమాసికానికి సంబంధించి ముఖ్యమంత్రి విద్యాదీవెన నిధులు బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి విడుదల చేశారన్నారు. జిల్లాలో 37,228 మంది విద్యార్థులకు సంబంధించి 33,226 తల్లుల ఖాతాల్లోకి రూ.32.08కోట్లు విడుదల చేశారన్నారు. ఈ పథకం 2019లో ప్రారంభమైందని కేవలం గుంటూరు జిల్లాకే రూ.562కోట్లు విద్యార్థుల కోసం అందజేశారన్నారు. ప్రభుత్వం అందించే ఈ చేయూతను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా మాట్లాడుతూ పేదరికాన్ని కేవలం విద్య ద్వారా జయించవచ్చని నమ్మి ముఖ్యమంత్రి రూ.వేల కోట్లు వెచ్చిస్తున్నారన్నారు. పేదరికాన్ని విద్యతో జయించే క్రమంలో విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. ఒక్క తరం చదువుకుంటే తరతరాలు బాగుపడతాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు నమూనా చెక్కును కలెక్టర్, జెడ్పీ చైర్‌పర్సన్ క్రిస్టినా, గుంటూరు డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కుమ్మరి శాలివాహన చైర్మన్ మండేపూడి పురుషోత్తం, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు ముంతాజ్ పఠాన్, కొత్తా చినపప్పరెడ్డి, గనిక ఝాన్సీరాణి, కోలా భవాని, బత్తుల దేవానంద్, పఠాన్ జమీరా బేగం, షేక్ అబీదా బేగం, సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూదనరావు, డీఆర్‌ఓ చంద్రశేఖర్ నమూనా చెక్కును అందజేశారు.

ముఖ్యమంత్రి రుణం తీర్చుకోలేను..



ప్రస్తుతం విద్య ఖరీదైన అంశం. మాలాంటి పేద విద్యార్థులకు పెద్ద చదువులు ఊహకు అందని పరిస్థితి. సీఎం వైఎస్ జగన్ సహృదయంతో జగనన్న విద్య కానుక, వసతి దీవెన లాంటి పథకాల ద్వారా మాకు ఉచితంగా విద్యనందిస్తున్నారు. ముఖ్యమంత్రి రుణం తీర్చుకోలేను.

– సుజాత, డిగ్రీ మూడో సంవత్సరం, ప్రభుత్వ మహిళా కళాశాల

విద్య అనే బ్రహ్మాస్త్రాన్ని అందిస్తున్నారు



ఆడబిడ్డలను తోబుట్టువులుగా చూసే సీఎం జగనన్న నా లాంటి పేద యువతకు విద్య అనే బ్రహ్మాస్త్రాన్ని ఇస్తున్నారు. ఆయన రుణం తప్పక తీర్చుకుంటాం. ప్రతి సెమిస్టర్‌కు క్రమం తప్పకుండా నగదు అందజేస్తున్నారు. మా ఇంట్లో కూడా అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయి.

– సునీత, పారా మెడికల్ కోర్సు విద్యార్థిని

నేలవాలిన ఆశలు



దుగ్గిరాలలో పడిపోయిన మొక్కజొన్న



నేలవాలిన అరటి చెట్లు

తాడేపల్లిరూరల్: మంగళగిరి నియోజకవర్గవ్యాప్తంగా ఆదివారం తెల్లవారుజామున ఈదురుగాలులతో కూడిన వర్షం పడడంతో పంటలకు అపార నష్టం వాటిల్లింది. దుగ్గిరాల మండల పరిధిలో వరి కోతల అనంతరం రైతులు మొక్కజొన్న వేశారు. ఇప్పుడిప్పుడే మొక్కజొన్న కండెలు వస్తున్నాయి. పంట మరో నెల రోజుల్లో చేతికి వస్తుందనగా గాలివాన బీభత్సం సృష్టించడంతో మొక్కజొన్న తోటలు నేలవాలాయి. శృంగారపురం, పెదపాలెం, చినపాలెం, కంఠంరాజు కొండూరు, పెరికలపూడి, గొడవర్రు తదితర ప్రాంతాల్లో ఎకరంలో 20 నుంచి 30 శాతం వరకు మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు రైతులు తెలియజేశారు. దుగ్గిరాల మండల పరిధిలోని తుమ్మపూడి, కంఠంరాజు కొండూరు తదితర ప్రాంతాల్లో ఉన్న సపోటా, నిమ్మ తోటల్లో ఈదురుగాలులకు కాయలు రాలిపోయాయి. మంగళగిరి రూరల్ పరిధిలోను, తాడేపల్లి రూరల్ పరిధిలో అక్కడక్కడ పసుపు వండి ఆరబోసిన వాటిలో వర్షపు నీరు చేరింది. తాడేపల్లి మంగళగిరి రూరల్ పరిధిలోనూ, నూతక్కి, రేవేంద్రపాడు, పెదవడ్లపూడి, చినవడ్లపూడి, మెల్లెంపూడి, గుండిమెడ, చిర్రావూరు, ప్రాతూరు, కుంచపల్లి, ఉండవల్లి, పెనుమాక తదితర ప్రాంతాల్లో ఎకరం అరటి తోటలో 70 నుంచి 150 చెట్ల వరకు విరిగిపోయాయని, మరో 10-15 రోజుల్లో గెల కాపునకు వస్తుందనగా ఈవిధంగా జరిగిందని రైతులు వాపోయారు. కూరగాయల తోటలు, పూల తోటలు పూర్తిగా దెబ్బతిన్నట్లు రైతులు తెలియజేశారు. గత మూడు రోజుల నుంచి అక్కడక్కడ చెదురుమదురుగా వర్షాలు పడుతున్నప్పటికీ రైతులకు ఎటువంటి నష్టం కలగలేదని, రాత్రి వీచిన గాలుల వల్ల అపార నష్టం వాటిల్లిందని రైతులు అంటున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి గాయాలు

- క్షతగాత్రుల ఆస్పత్రికి తరలింపులో అధికారి చొరవ
- దగ్గరుండి జీజీహెచ్‌లో వైద్యం చేయించిన వైనం



గాయపడిన రాకేశ్వరి బంధువులతో మాట్లాడుతున్న శివకుమార్ రెడ్డి

గుంటూరు మెడికల్: నగర పరిధిలో పుల్లడిగుంటలో ఆదివారం చోటుచేసుకున్న రోడ్డు వలస కార్మికులు గాయపడ్డారు. అయితే ప్రమాద ఘటన స్థలంలోనే క్షతగాత్రులు ఉన్నా పట్టించుకోలేదు. పరిస్థితిని అదే రోడ్డులో వెళ్తుగా డెప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం.వి.శివకుమార్ రెడ్డి గమనించారు. తక్షణమే తన వాహనాన్ని నిలిపి ఘటనపై వాకబు చేశారు. తక్షణమే ఆస్పత్రికి చేర్పించేందుకు చర్యలు చేపట్టారు. వివరాలు.. కూలీగా పనిచేసేందుకు ఛత్తీస్‌గడ్ నుంచి నెలరోజుల కిందట పుల్లడిగుంటకు ఓ కుటుంబం వచ్చింది. పనుల నిమిత్తం వెళ్తుండా రోడ్డుపై వాహనం ఢీకొట్టింది. దీంతో రాకేశ్వరి ఆమె ఐదేళ్ల బిడ్డ తీవ్రంగా గాయపడ్డారు. అయినా స్థానికులు సెల్‌ఫోన్‌లో ఫొటోలు తీసుకుంటున్నారే తప్పా 108కు సమాచారం ఇవ్వలేదు. ఇది గమనించిన శివకుమార్ రెడ్డి ఆస్పత్రికి తరలించేందుకు వాహనం ఏర్పాటు చేయించారు. రోడ్డుపై వాహనాలు నిలిపి ప్రమాద బాధితులను చూస్తూ ఉండిపోవటంతో నిలిచిన ట్రాఫిక్‌ను ఆయనే కొద్దిసేపు ట్రాఫిక్ పోలీస్ మాదిరిగా మారి ట్రాఫిక్ క్లియర్ అయ్యేలా పనిచేశారు. రోడ్డు ప్రమాద బాధితులు గుంటూరు జీజీహెచ్‌కు వచ్చిన తీసుకెళ్లగా ఆయన స్వయంగా ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి ఆస్పత్రి ఆర్‌ఎంఓ బత్తుల వెంకట సతీష్‌కుమార్‌తో మాట్లాడి వారిని వార్డులో చేర్చే వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు స్థానికులు తక్షణమే సమాచారాన్ని 108కు, పోలీస్ సిబ్బందికి తెలియజేయటం ద్వారా ప్రాణాలు పోకుండా కాపాడవచ్చని శివకుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- చిదంబరం ఎంపీ తిరుమవళవన్
- కొల్లిపరలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ
- తెనాలి నుంచి కొల్లిపర వరకు భారీ ర్యాలీ



కొల్లిపరలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న ఎంపీ తిరుమవళవన్, వేదికపై కేసన, సురేంద్ర తదితరులు

తెనాలి టౌన్: అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాని, ఆంధ్రప్రదేశ్‌లో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు అభినందనీయమని చిదంబరం పార్లమెంట్ సభ్యుడు తిరుమవళవన్ పేర్కొన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న అంబేడ్కర్ విగ్రహాలు దళితజాతి నాటుతున్న విత్తనాలుగా పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొల్లిపరలో అంబేడ్కర్ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఎంపీ తిరుమవళవన్, తెనాలి మున్సిపల్ కౌన్సిలర్ గెడ్డేటి సురేంద్ర, ఝాన్సీవాణి దంపతులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా నిర్వహించిన సభకు తలకాయల సుధాకర్ బాబు స్వాగతం పలుకగా, కనపర్తి బెనహర్ అధ్యక్షత వహించారు. సభలో ఎంపీ తిరుమవళవన్ మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాల ప్రజలు ధైర్యంగా తిరగడానికి రాజ్యాంగం ఎంతగానో ఉపయోగపడుతోందని చెప్పారు. దేశంలో బడుగు, దళిత, బలహీనవర్గాల విముక్తి ప్రధాతగా అంబేడ్కర్‌ను చూస్తున్నామని చెప్పారు. ఆయనకు కులాన్ని ఆపాదించకూడదని హితవు పలికారు. అమెరికా, ఇటలీ, ఆస్ట్రేలియా దేశాల్లో కూడా అంబేడ్కర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.

లండన్ గ్రంథాలయంలో కారల్‌మార్క్స్, అంబేడ్కర్ విగ్రహాలు ఏర్పాటు చేశారని వివరించారు. రాజకీయ పార్టీ కన్నా అంబేడ్కర్ సిద్ధాంతిని నమ్మిన సురేంద్ర పిలుపు మేరకు విగ్రహావిష్కరణకు అధిక సంఖ్యలో యువకులు తరలిరావడం గర్వంగా ఉందని చెప్పారు. విముక్త చిరుతల కచ్చి (వీసీకే) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను నేటి యువత అనుసరించాలని కోరారు. బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆలోచన విధానాలను అమలు చేయాలని అంబేడ్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్లు వలన నేడు ఎందరో లబ్ధిపొందుతున్నారని తెలిపారు. కౌన్సిలర్ గెడ్డేటి సురేంద్ర మాట్లాడుతూ అటడుగు వర్గాల ఆశాజ్యోతి, బడుగుల బతుకుల్లో వెలుగునింపిన సూర్యుడు అంబేడ్కర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వీసీకే తెలంగాణ అధ్యక్షుడు శ్రీనివాస్, బీసీ నాయకులు డాక్టర్ ఆళ్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ కనపర్తి అబ్రహాం లింకన్, విగ్రహ కమిటీ కన్వీనర్ పిల్లి విజయభాస్కర్, కనపర్తి సంగీతరావు, దేవరపల్లి వీరయ్య, అక్కిదాసు కిరణ్‌కుమార్, ఉన్నవ నాని, నాలాది ప్రభాకర్, మంద్రు రాజు, పిల్లి గంగాధర్, కారుమంచి రవికుమార్, ఉన్నవ ప్రవీణ్, కంచర్ల విజయభాస్కర్, సొపాటి కిరణ్, కంచర్ల అమృతరాజు, చిలుమూరు ఝాన్సీ, జొన్నాదుల వెంకటేశ్వరరావు, తోట చంద్రశేఖర్, ఆరె శేఖర్, బి.రమేష్, వేము సమత, కంచర్ల శేషు, మాల మహానాడు అధ్యక్షులు గోళ్ళ అరుణ్‌కుమార్, సర్పంచ్ పిల్లి రాధిక పాల్గొన్నారు.

తెనాలి నుంచి భారీ ర్యాలీ

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తెనాలి నుంచి కొల్లిపర వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ద్విచక్ర వాహనాలతో యువకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక, అంబేడ్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మార్గం మధ్యలో నందివెలుగు సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి భారీ గజమాలలు వేశారు. కౌన్సిలర్ గెడ్డేటి సురేంద్ర, ఝాన్సీవాణి, సర్పంచి ధూళ్ళిపాళ్ళ పవన్‌కుమార్, మన్నవ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. శివలూరులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దావులూరు అడ్డరోడ్డులో యువకులు ఘనస్వాగతం పలికారు. ర్యాలీలో అంబేడ్కర్ చిత్రపటాలు ఆకర్షణీయంగా నిలిచాయి. కొల్లిపరలో సభ ప్రాంగణంలో వద్ద జై భీమ్ నినాదాలతో మార్మోగింది.

27 నుంచి కేవీపీఎస్ శిక్షణ తరగతులు

సత్తెనపల్లి: కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర శిక్షణ తరగతులు ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గంజిమాల రవిబాబు తెలిపారు. పట్టణంలోని పుతుంబాక భవన్‌లో కేవీపీఎస్ పల్నాడు జిల్లా కమిటీ సమావేశం చింతపల్లి నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. రవిబాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లా అమరావతిలో నిర్వహించనున్న తరగతులకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ రాజ్యాంగం ద్వారా ప్రజలకు వచ్చిన హక్కులను, చట్టాలను లేకుండా చేస్తున్న నేపథ్యంలో ఈ మనుధర్మ శాస్త్ర, రాజ్యాంగ వ్యతిరేక భావజాలాన్ని తిప్పికొట్టడానికి శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో కేవీపీఎస్ నాయకులు బొల్లెపల్లి రామారావు, నందిగం వీరబాబు, మాధవరావు, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

వినుకొండలో భారీ చోరీ

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలో భారీ దొంగతనానికి పాల్పడిన ఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. పట్టణంలోని పాత మార్కెట్ సమీపంలో గర్రెవారి వీధికి చెందిన వ్యాపారి కోట రామాంజనేయులు నివసం ఉంటున్నాడు. ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగలు రెచ్చిపోయారు. తాళం పగుల కొట్టి ఇంట్లోని కీబోర్డులో ఉన్న రూ.15లక్షల నగదు, 20 సవర్ల బంగారం ఆభరణాలు దోచుకెళ్లారు. శుభాకార్యానికి వెళ్లి ఇంటికి వచ్చి చూసేసరికి దొంగతనం జరిగినట్లు ఆదివారం గుర్తించారు. బాధితులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీసీ ఫుటేజ్‌లో నమోదైంది. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

పర్చూరు: ఉరేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని ఏదుబాడులో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ చెంచు ప్రసాద్ అందించిన వివరాలు.. గ్రామానికి చెందిన నిజాంపట్నం నిర్మల(47) నాలుగు ఎకరాలు పొగాకు, 2 ఎకరాలు మిరప సాగు చేసింది. అకాల వర్షానికి పంట దెబ్బ తినడంతోమనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుంది. సోదరుడు శంకరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

44 టీఎంసీలకు చేరిన పులిచింతల ప్రాజెక్టు



అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు నీటి సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా ఎగువ పరివాహక ప్రాంతాలలో కురిసిన వర్షం నీరు వచ్చి చేరడంతో ప్రస్తుత నీటి నిల్వ 44.1326 టీఎంసీలకు చేరింది. ఇది 173.9480 అడుగుల లోతుతో సమానం. ప్రాజెక్టు రేడియల్ గేట్స్ మొత్తం మూసి ఉంచినట్లు ప్రాజెక్టు ఏఈ రాజశేఖర్ ఆదివారం విలేకరులకు తెలిపారు. ఎగువ నుండి 4,000 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా, క్రస్ట్ గేటు లీకుల ద్వారా దిగువ 200 క్యూసెక్కులు మాత్రమే వెళుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ప్రాజెక్టులో కృష్ణా, డెల్టా ప్రాంత రైతులకు రెండు సీజన్ల పాటు ఏడాదిలో రెండు పంటలు పండించుకునేందుకు అవసరమైన సాగునీరు నిల్వ ఉంది. గత నాలుగేళ్లుగా ప్రతి ఏటా ప్రాజెక్టులో 44 టీఎంసీలకు నీరు చేరుతూనే ఉంది. గత ప్రభుత్వ హయాంలో ఎన్నడూ ప్రాజెక్టులో 25 నుంచి 30 టీఎంసీలకు మించి నిల్వ ఉన్న పరిస్థితి లేదు.

అద్దంకి శాసనం కోసం కృషి హర్షణీయం

బాపట్ల అర్బన్: అద్దంకి పద్య శాసనాన్ని తిరిగి రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం హర్షణీయమని ఫోరం కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు ప్రభుత్వానికి లేఖ రాయడం ముదావహం అని, ఇది తెలుగు సాహిత్యంలో మొట్టమొదటి పద్యశాసనంగా నిలుస్తోందని పేర్కొన్నారు. 12 శతాబ్దాల క్రితం బాపట్ల జిల్లాలోని అద్దంకిలో ఈ పద్య శాసనం వెలుగు చూసిందన్నారు. అంటే తెలుగు సాహిత్యంలో తొలి కిరణాలు బాపట్ల జిల్లా నుంచే ప్రసరించాయన్నారు.

తెలుగు సాహిత్యం బాపట్ల జిల్లాలోనే ఓనమాలు దిద్దుకున్న విషయాన్ని వెల్లడించారు. సంస్కృత భాషాపెత్తనాన్ని ధిక్కరించి, తెలుగు పద్యాలను శాసనాల కెక్కించిన కవులు ఆనాడే జిల్లాలో ఉండడం మనకు గర్వకారణమన్నారు. తెలుగు పద్య మహా సౌధానికి పునాదిరాళ్లు మోసినవారు మన జిల్లా వారు కావడం విశేషమన్నారు. తూర్పు చాళుక్య మహారాజు మూడవ గుణగ విజయాదిత్యుడు కాలం నాటిది ఈ శాసనమన్నారు. ఆయన సేనాధిపతి పాండురంగడు క్రీస్తు శకం 848లో దీనిని వేయించారని చరిత్ర చెబుతోందన్నారు. అద్దంకి పొలాల్లో ఇది లభ్యమైందని, తరువాత 1922లో దీనిని చెన్నై ఎగ్మోర్‌లోని ప్రభుత్వ మ్యూజియానికి తరలించినట్లు చరిత్ర చెబుతోందని వివరించారు. దానిని వందేళ్ల తర్వాత రాష్ట్రానికి తిరిగి తీసుకురావడానికి ప్రయత్నాలు జరగడం ఆహ్వానించదగ్గ పరిణామంగా పేర్కొన్నారు.

గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: యన్.టి.ఆర్. సహకార భవన్, 2/13, బ్రాడీపేట, గుంటూరు ☎0863-2355460, 2325834

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టుపెట్టి తీసుకున్న ఋణములు గడువు తీరినను, తిరిగి చెల్లింపులో విఫలమైనందున ది.30-03-2023 మధ్యాహ్నం గం|| 1-00కు బ్యాంక్ పరిపాలనా కార్యాలయంలో 2/13 బ్రాడీపేట, గుంటూరు ఆవరణలో బంగారు నగలు వేలం నిర్వహించబడును. వేలం నోటీసు అందని ఋణగ్రహీతలు ఈ వేలం ప్రకటనను నోటీసుగా భావించవలెను. పాక్షికంగా కాని పూర్తిగా ఆపివేయుటకు తదుపరి ఏదైనా ముందస్తు నోటీసులు ఇవ్వకనే వేలము ఆపివేయుటకు ఇతర మార్పులు చేర్పులకు బ్యాంకు వారికి పూర్తి హక్కు కలిగి ఉన్నది.

క్ర. సం.	ఋణ ఖాతా నెం	ఋణ గ్రహీత పేరు	తండ్రి/భర్త పేరు	చిరునామా	[illegible]
		నెకరికల్లు బ్రాంచ్			
1	505012140855	భరత వెంకట రామరాజు	సత్య నారాయణ	చీమలమర్రి	26.2
2	505012141316	మొగిలిచర్ల శ్రీనివాసరావు	గోపాలం	వల్లగుంట్ల	30
3	505012141699	ఐత్తుల సుబ్బారెడ్డి	వెంకటస్వామిరెడ్డి	నరసింగపాడు	20
4	505012143211	షేక్ నాగులమీరా	మస్తాన్	నెకరికల్లు	30.4
5	505012143825	ఉడత వి.ఎస్.నాగేశ్వరావు	వెంకటసుబ్బారావు	రూపెనగుంట్ల	41
6	505012144245	కుందవరపు పాపిరెడ్డి	కోటిరెడ్డి	నరసింగపాడు	18.2
7	505012144936	షేక్ ఇస్మాయిల్ ఫరీద్	హుస్సేన్	నెకరికల్లు	23
8	505012145546	కుమ్మరి వెంకటరత్నం	వెంకటస్వామి	నెమలిపురి	9.2
9	505012147567	షేక్ నాహర్	నన్నే సాహెబ్	నెకరికల్లు	30.5
10	805012149891	మొగిలిచర్ల శ్రీనివాసరావు	గోపాలం	వల్లగుంట్ల	17
11	805012150319	నూతి శివమ్మ	కృష్ణారావు	వల్లగుంట్ల	59
12	805012150670	మేడూరి పెద్దరంగారావు	హనుమంతరావు	గుండ్లపల్లి	53
13	805012151493	దేవంగి ఇస్మాయేలు	సుందరావ్	నెకరికల్లు	8
14	805012151617	భరత వెంకటరామరాజు	సత్యనారాయణ	చీమలమర్రి	53
15	805012151674	సూరేపల్లి వెంకట శివ	కోటి నాగయ్య	నెకరికల్లు	54
16	805012151685	సూరేపల్లి వెంకట శివ	కోటి నాగయ్య	నెకరికల్లు	55
17	805012152033	భరత వెంకట రామరాజు	సత్యనారాయణ	చీమలమర్రి	56
18	805012152088	షేక్ మీరావలి	ఖాసిం	నెకరికల్లు	17
19	805012153172	కొమ్మర శ్రీనివాసరావు	వెంకటేశ్వర్లు	[illegible]	6
20	805012153194	షేక్ మీరావలి	ఖాసిం	నెకరికల్లు	36
21	805012153467	కాసా రామకృష్ణ	సైదయ్య	నెకరికల్లు	64
22	805012153478	కాసా మల్లేశ్వరి	రామ కృష్ణ	నెకరికల్లు	60
23	805012154607	జొన్నలగడ్డ హనుమంతరావు	సైదయ్య	నెకరికల్లు	15
24	805012156433	రామావత్ పర్మానాయక్	కోటి నాయక్	గుండ్లపల్లి	40
25	805012156446	రామావత్ పర్మానాయక్	కోటి నాయక్	గుండ్లపల్లి	15
26	805012157687	షేక్ జనిమిల్ల హుస్సేన్	జనీ సాహెబ్	నెకరికల్లు	31
27	805012158024	తెలగొర్ల బాలయ్య	చిన గురవయ్య	చీమలమర్రి	15
28	805012161412	షేక్ మస్తాన్‌వలి	మస్తాన్	కుంకలగుంట	12
29	805012163408	షేక్ మస్తాన్‌వలి	[illegible]	కుంకలగుంట	8
30	805012163600	చిట్టి వెంకటేశ్వర్లు	శివయ్య	నెకరికల్లు	11
31	805012167287	బొర్రా వెంకటేశ్వరరావు	లింగయ్య	చీమలమర్రి	13
32	805012168065	రామిరెడ్డి వెంకటవాసు	శ్రీనివాసరావు	నెకరికల్లు	44
33	805012168076	షేక్ జొండపల్లి సైదా	సిరాజ్‌షా	[illegible]	13
34	805012168350	గొల్లపల్లి నరేంద్రకుమార్	ఇమ్మాన్యుయేల్	కండ్లకుంట	31
		మందడం బ్రాంచ్			
1	505011766702	కొలేటి మహేష్	ఆదాము	మందడం	8
2	505011768234	మేకల మణి	అబ్బయ్య	మందడం	15.6
		కొరిటెపాడు బ్రాంచ్			
1	505006653300	గోలి శ్రీనివాసరావు	గోలి ఆదామయ్య	కొరిటెపాడు,గుంటూరు	20
		సత్తెనపల్లి బ్రాంచ్			
1	505010650391	పడిగల సుధాకర్	[illegible]	గోరంట్ల	30
		రేపల్లె బ్రాంచ్			
1	505010012195	ఉప్పు నాగరాజు	రమణ	10వార్డ్,రేపల్లె	8
		చేబ్రోలు బ్రాంచ్			
1	505002324456	షేక్ సుభానీ	గాలిబ్	[illegible], చేబ్రోలు	16
2	505002318671	రాచ శ్రీనివాసరావు	శివయ్య	[illegible]	51
3	505002324094	కోరాడ శ్యాంసన్	సుబ్బారావు	కొత్తరెడ్డిపాలెం	14
4	505002324232	[illegible]	రామకోటయ్య	[illegible]	15
		మంగళగిరి బ్రాంచ్			
1	505006636244	షేక్ షకీలా	తారక్	యర్రబాలెం	11.6
2	505006636255	షేక్ షకీలా	తారక్	యర్రబాలెం	36
		ఫిరంగిపురం బ్రాంచ్			
1	505007958391	గొట్టిపాటి ఆదమ్	యేసు	113-తాళ్లూరు	20
5	505007991982	నరసింహారావు మంతెన	చెన్నయ్య	గుండ్లపాడు	10
		పెదకూరపాడు బ్రాంచ్			
1	505007779647	[illegible]	కృష్ణారావు	పెదకూరపాడు	30
		క్రోసూరు బ్రాంచ్			
1	505006906307	[illegible] రాధాకృష్ణ	తిరుపతయ్య	[illegible]	36
2	505006909614	నల్లబోయిన అప్పారావు	తిరుపతయ్య	[illegible]	6.6
3	505006916575	[illegible] రామలమ్మ	కోటేశ్వరరావు	కొండూరు	19
4	505006908351	గుండబోలు రాణి	చిన వెంకటేశ్వర్లు	అందుకూరు	19
5	505006908801	క్రోసూరు మంగమ్మ	నాగేశ్వరరావు	క్రోసూరు	40
6	505006906484	గుండబోలు రాణి	చిన వెంకటేశ్వర్లు	అందుకూరు	18
7	505006912005	[illegible]	[illegible]	కొండూరు	16.5
		ITB తెనాలి బ్రాంచ్			
1	505004646302	[illegible]	వెంకటేశ్వర్లు	[illegible], తెనాలి	26.5
2	505004650162	[illegible] ఉమాదేవి	సుబ్బారావు	[illegible]	40.0
3	505004651064	[illegible]	మోషె	[illegible]	22.5
4	505004653731	[illegible] కోటేశ్వరరావు	సాంబశివరావు	[illegible]	34.6
5	505004654822	[illegible]	[illegible]	[illegible]	46.2
6	505004656483	[illegible]	రాఘవయ్య	[illegible]	15.6
7	505004656825	[illegible]	సాంబశివరావు	[illegible]	20.0
		భట్టిప్రోలు బ్రాంచ్			
1	505011936413	ఉన్నవ చంద్రశేఖర్	కోటేశ్వరరావు	రేపల్లె	42
2	505011928632	[illegible]	[illegible]	[illegible]	31
3	505011902419	[illegible] గీతా	వెంకటేశ్వరరావు	[illegible]	23.5
4	505011923621	[illegible]	[illegible]	[illegible]	20
		ఖాజీపాలెం బ్రాంచ్			
1	805005101927	సూరె సత్యనారాయణ	సుబ్బారావు	ఏ.బి.పాలెం	60
2	805005102763	[illegible] శ్రీనివాసరావు	[illegible]	[illegible]	23
3	805005109329	పిట్టు సురారెడ్డి	[illegible]	[illegible]	23
4	805005101143	[illegible] సత్యనారాయణ	[illegible]	[illegible]	60
5	805005063291	[illegible]	వెంకట్ రెడ్డి	టి.ఎస్.పాలెం	20
		సంతగుడిపాడు బ్రాంచ్			
1	805010534060	[illegible] వెంకటరమణారావు	[illegible]	[illegible]	44
		దాచేపల్లి బ్రాంచ్			
1	805003802674	[illegible]	[illegible]	[illegible]	39
2	805003806990	[illegible]	[illegible]	దాచేపల్లి	6
3	805003589966	[illegible]	వెంకటేశ్వరరావు	నడికుడి	20
4	805003618221	[illegible] చిన్న లాజర్	ఇస్మాయేల్	దాచేపల్లి	6
5	805003600950	[illegible]	శ్రీనివాసరావు	దాచేపల్లి	80
		పొన్నూరు బ్రాంచ్			
1	805009117116	[illegible]	పున్నయ్య	[illegible], పొన్నూరు	6
2	805009124363	[illegible] వెంకటరామయ్య	సుబ్బయ్య	[illegible]	32
3	805009124485	[illegible]	వీరయ్య	ఉప్పరపాలెం	16
4	805009127612	శ్రీనివాసరావు [illegible]	[illegible]	[illegible]	48
5	805009128140	నాగేశ్వరరావు [illegible]	[illegible]	[illegible], గుంటూరు	31
6	805009129223	[illegible]	సాంబశివరావు	[illegible]	6
7	805009132724	[illegible] మల్లికార్జునరావు	[illegible]	[illegible]	31
8	805009133217	[illegible] నాగమణి	వెంకటరాజు	[illegible]	15
9	805009134656	నాగేశ్వరరావు [illegible]	సాంబయ్య	ఉప్పరపాలెం	14
10	805009137185	[illegible]	సూర్యనారాయణ	[illegible]	50
11	805009137201	మహబూబ్ సుభానీ షేక్	మస్తాన్	మన్నవ, పొన్నూరు	7
12	805009137563	[illegible]	నాగభూషణం	మన్నవ, పొన్నూరు	25
13	805009137934	కొంత ప్రియాంక	రామకోటేశ్వరరావు	ఉప్పరపాలెం	28
14	805009141600	కాగితాల వెంకటేశ్వర్లు	వెంకటేశ్వర్లు	మన్నవ, పొన్నూరు	20
15	805009141740	[illegible]	కృష్ణప్రసాద్	ఉప్పరపాలెం	44
16	805009141853	కాగితాల వెంకటేశ్వర్లు	వెంకటేశ్వర్లు	మన్నవ, పొన్నూరు	7
17	805009141999	[illegible]	[illegible]	[illegible]	20
18	805009142132	రామారావు [illegible]	[illegible]	మన్నవ, పొన్నూరు	12
19	805009142461	[illegible]	[illegible]	[illegible]	60
20	805009143077	నాగభూషణం [illegible]	వెంకటేశ్వర్లు	[illegible]	47
21	805009143216	[illegible]	నాగేశ్వరరావు	బ్రాహ్మణకోడూరు	11
22	805009144560	[illegible] నాగమణి	శ్రీనివాసరావు	[illegible], పొన్నూరు	36
23	805009144571	[illegible] నాగమణి	శ్రీనివాసరావు	[illegible], పొన్నూరు	33
24	805009144616	[illegible] షేక్	జానీ సాహెబ్	మన్నవ, పొన్నూరు	22
25	805009144661	షేక్ [illegible] సాహెబ్	సిలార్ సాహెబ్	మన్నవ, పొన్నూరు	11
26	805009146654	[illegible]	వీరయ్య చౌదరి	[illegible]	30
27	805009148804	యేమినేని రాజేష్	వెంకట్రావు	[illegible], పొన్నూరు	100
28	805009148816	యేమినేని రాజేష్	వెంకట్రావు	[illegible], పొన్నూరు	43
29	805009148820	యేమినేని రాజేష్	వెంకట్రావు	[illegible], పొన్నూరు	48
30	805009148848	యేమినేని రాజేష్	వెంకట్రావు	[illegible], పొన్నూరు	90
31	805009148859	యేమినేని రాజేష్	వెంకట్రావు	[illegible], పొన్నూరు	45
32	805009148880	యేమినేని రాజేష్	వెంకట్రావు	[illegible], పొన్నూరు	50
33	805009154136	[illegible]	[illegible]	బ్రాహ్మణకోడూరు	35
34	805009157308	సాంబశివరావు [illegible]	[illegible]	[illegible]	20
35	805009157319	సాంబశివరావు [illegible]	[illegible]	[illegible]	62
36	805009157829	[illegible]	శ్రీనివాసరావు	[illegible], పొన్నూరు	7
37	805009157965	[illegible]	పున్నయ్య	[illegible], పొన్నూరు	37
38	805009157976	[illegible]	పున్నయ్య	[illegible], పొన్నూరు	44
39	805009162567	[illegible]	అప్పారావు	[illegible]	22
40	805009162668	నాగేశ్వరరావు [illegible]	సుబ్బారాయుడు	మన్నవ, పొన్నూరు	11
41	805009162839	మహబూబ్ జాని	ఇస్మాయేల్	25వ వార్డు	39
42	805009162840	షేక్ పెద సైదా	మహబూబ్	మన్నవ, పొన్నూరు	24
43	805009163256	పార్వతి బోయిన	[illegible]	కొండముడి	28
44	805009163297	పార్వతి బోయిన	[illegible]	కొండముడి	21
45	805009163605	[illegible]	కోటయ్య	[illegible], పొన్నూరు	43
46	805009163616	వెంకటేశ్వర్లు [illegible]	నాగభూషణం	బ్రాహ్మణకోడూరు	15
47	805009163730	[illegible]	[illegible]	కొండముడి,పొన్నూరు	29
48	805009164337	[illegible]	[illegible]	[illegible]	56
49	805009165148	[illegible]	[illegible]	[illegible]	15
50	805009166433	[illegible]	సాంబశివరావు	[illegible]	40
51	805009166636	[illegible]	మనోహరం	[illegible]	37
52	805009166651	[illegible] షేక్	[illegible]	[illegible]	8
53	805009166807	[illegible]	శ్రీధర్	గోరికపాడు	60
54	805009166818	[illegible] శ్రీధర్	[illegible]	గోరికపాడు	60
55	805009166470	[illegible]	వెంకటేశ్వరరావు	[illegible]	18
56	805009167270	నారాయణ [illegible]	వెంకటయ్య	[illegible]	13
57	805009167496	[illegible] సాంబశివరావు	పుల్లయ్య	తెలగపాలెం	19
58	805009167600	వెంపటి సురేష్	శ్రీనివాసరావు	[illegible],పొన్నూరు	26
59	805009168003	రవి [illegible]	వెంకటేశ్వర్లు	ఉప్పరపాలెం	18.5
60	805009168376	[illegible] వెంకటేశ్వరరావు	రామ కోటయ్య	4వవార్డు, పొన్నూరు	6
61	805009168758	రవి [illegible]	వెంకటేశ్వర్లు	ఉప్పరపాలెం	34
62	805009168567	[illegible] శ్రీనివాసరావు	పుల్లయ్య	[illegible]	28
		మాచర్ల బ్రాంచ్			
1	805006288732	[illegible]	ఆనంద్ నాయక్	[illegible]	16
2	805006294428	[illegible] నాగరాజు	శ్రీను	[illegible]	23
3	805006294610	[illegible] శ్రీనివాసరావు	గురవయ్య	[illegible]	95
4	805006296200	[illegible] నరసింహారావు	వెంకటేశ్వర్లు	[illegible]	46
5	805006316964	[illegible]	[illegible]	[illegible]	30
6	805006317481	గాలి నారాయణ	[illegible]	[illegible]	19
7	805006321453	[illegible]	[illegible]	[illegible]	35

ఋణగ్రహీతలు మరణించిన పక్షంలో బ్యాంకు నియమనిబంధనల ప్రకారం వారి చట్టబద్ద వారసులకు వర్తించును. వేలంలో పాల్గొనదలచిన వారు ది. 30-03-2023 మధ్యాహ్నం 12గం||లోపు రూ. 25వేలు ధరావత్తు చెల్లించవలయును. వేలము నియమ నిబంధనల వివరముల కొరకు బ్రాంచ్ మేనేజర్ ను సంప్రదించగలరు.

తేది : 19-03-2023
ప్రదేశం : గుంటూరు

సం/- ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
జి.డి.సి.సి.బ్యాంక్, గుంటూరు